# డయల్ 100కు గత నెలలో 1,441 ఫోన్‌కాల్స్

## వచ్చిన అన్ని కాల్స్‌కు పోలీసుల తక్షణ స్పందన : ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి

**అనంతపురం విద్య, నవంబర్ 2 ప్రభ న్యూస్** అనంతపురం జిల్లా నుండీ డయల్ - 100 కు అక్టోబర్ నెలలో వచ్చిన అన్ని కాల్స్ కు పోలీసుల తక్షణమే స్పందించారు. గత నెలలో మొత్తం జిల్లా నుండీ 1,441 ఫోన్ కాల్స్ వెళ్లాయి. ఇందులో 09 కేసులు కూడా నమోదు చేశారు. రోడ్డు ప్రమాద క్ష తగాత్రులను సకాలంలో ఆసుపత్రుల్లో చేర్పించి ప్రాణాలు రక్షించడం.. వివిధ కారణాలుతో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన వారిని కాపాడటం... బాడిలీ అఫెన్సెస్ తీవ్రం కాకుండా కట్టడి చేయడం... వరదల విపత్తులో ప్రజల్ని కాపాడటం...ఇలా జిల్లాలో పోలీసులు ఎన్నో ప్రజోపయోగ సేవలు అందించారు. గత నెలలో జిల్లా నుండీ డయల్ - 100 క ు వచ్చిన కాల్స్ ... పోలీసుల స్పందన, పనితీరుపై జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి సమీక్షించి ఆ గణాంకాలను వెల్లడించారు.

**12 మంది రోడ్డు ప్రమాద క్షతగాత్రుల ప్రాణాలు కాపాడిన పోలీసులు.** జిల్లాలో వేర్వేరు సందర్భాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లోని 12 మంది క్షతగాత్రుల ప్రాణాలను పోలీసులు కాపాడారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే సంబంధిత రోడ్ సేఫ్టీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆగమేఘాలపై సమీపంలోని ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు చేయించడం వలన 12 మంది ప్రాణాలు సురక్షితమయ్యాయి.




**15 మంది ఆత్మహత్యాయత్నాలు నిలువ రింపు, ప్రాణాలు కాపాడటం..**జిల్లాలో వేర్వేరు కారణాలతో ఆత్మహత్యాయత్నాలకు వేర్వేరుగా పాల్పడిన 15 మందిని అనంతపురం 2 టౌన్ , 3 టౌన్, 4 టౌన్ , తాడిపత్రి అర్బన్ , ఇటుకలపల్లి, బుక్కరాయసముద్రం, కంబదూరు, గుంతకల్లు 1 టౌన్, శింగనమల పోలీసులు సంబంధిత బ్లూకోల్ట్ సిబ్బందితో కలిసి నిలువరించారు. ఆతర్వాత కౌన్సెలింగ్ నిర్వహించి ఆయా కుటుంబాలకు కుటుంబ సభ్యులకు వారిని అప్పగించారు.

**బాడిలీ అఫెన్స్ కట్టడి...**అనంతపురం 1 టౌన్ , 4వ టౌన్ పోలీసు స్టేషన్ల పరిధిలో చోటు చేసుకున్న బాడిలీ అఫెన్స్ లు తీవ్రం కాకుండా ఆయా పోలీసులు కట్టడి చేశారు.

**తప్పిపోయిన ఏడుగురు చిన్నారులను ఆయా తల్లిదండ్రులకు అప్పగింత..** నార్పల, గుత్తి, అనంతపురం 4 ఖ టౌన్ , 2 టౌన్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో వేర్వేరుగా తప్పిపోయిన ఏడుగురు చిన్నారులను ఆయా పోలీసులు పట్టుకుని ఆ తల్లిదండ్రులకు అప్పగించారు.

**ఐదు చోట్ల అగ్ని ప్రమాదాల నిలువరింత....**రాయదుర్గం, బుక్కరాయసముద్రం, పామిడి, తాడిపత్రి అర్బన్ పోలీసులు మరియు ఆయా అగ్నిమాపక శాఖ అధికారులతో కలసి ఆయా పరిధుల్లో చెలరేగిన అగ్ని ప్రమాదాలను నిలువరించారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# జగనన్న వల్లే ఇల్లు కట్టుకున్నాం

## కలెక్టర్‌తో పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారురాలు



ప్రభుత్వ గృహాలను పరిశీలిస్తున్న అధికారులు

**అనంతపురము, నవంబరు 02 ప్రభ న్యూస్ ప్రతినిధి**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప ుణ్యమా సొంతిల్లు నిర్మించుకోగలిగామని బుక్కరాయ సముద్రం మండలం, భద్రం పల్లికి చెందిన మహిళ మారుతి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మితో పేర్కొన్నారు. భర్త రాము బేల్దారి పని చేస్తే వచ్చే సంపాదనతో జీవితం నెట్టుకొస్తున్న తమక ంటూ ఈరోజు ఒక ఇల్లు ఉందంటే అది జగనన్న వల్లనే సాధ్య మైందన్నారు. బుధవారం మండలం పర్యటనలో భాగంగా భద్రం పల్లి హౌసింగ్ లే అవుట్ ను జిల్లా కలెక్టర్ సందర్శిం చారు. లే అవుట్ లో ఇల్లు కట్టుకున్న లబ్ధిదారురాలితో ముచ్చటించారు. ఇద్దరు పిల్లలను బాగా చదివించుకోవాలని చెప్పారు.కాలనీలో విద్యుత్ సరఫరా, నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశిం చారు.జిల్లా కలెక్టర్ మండల పర్యటనలో ఆర్డీవో మధుసూదన్, డీఐపీఆర్వో గురుస్వామి, ఎంపీడీవో తేజోష్న హౌసింగ్ డీఈ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాల్లో వేగం పెంచాలి

**అనంతపురము, నవంబరు 02 ప్రభ న్యూస్ ప్రతినిధి** గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, వెల్ నెస్ సెంటర్లు వంటి భవన నిర్మాణాల్లో వేగం పెరగాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులతో పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పామిడి, గార్లదిన్నె, అనంతపురము రూరల్ మండలాల్లో నిర్మాణ పనులను పరిశీలించేందుకు క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. పామిడి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో వెల్ నెస్ సెంటర్, ముంటి మడుగు గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం, అనంతపురము రూరల్ మండలం రాచన పల్లి గ్రామంలో పాల శీతలీకరణ కేంద్రాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. డిసెంబరు నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ పర్యటనలో ఆర్డీవోలు మధుసూదన్, జె.రవీంద్ర, డీఐపీఆర్వో గురు స్వామి, మరియు ఆయా మండల అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ఎరువుల బకాయిలు చెల్లించాలి : జేసీ



అధికారులతో మాట్లాడుతున్న జేసీ కేతన్‌గార్గ్

**అనంతపురము, ప్రభ న్యూస్ బ్యూరో**సకాలంలో ఎరువుల బకాయిలు చెల్లించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు.గార్లదిన్నె మండల కేంద్రంలోని రైతు భరోసా1, 2 కేంద్రాలను మంగళవారం అసిస్టెంట్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ తో కలిసి జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాయింట్ కలెక్టర్ రైతు భరోసా 1, 2 కేంద్రాల లోని రికార్డులను పరిశీలించారు. అక్కడి కేంద్రాలలో ఉంచిన సోషల్ ఆడిట్ జాబితాలను పరిశీలించారు. అనంతరం పంట నమోదు చేసిన గ్రీవేన్స్ రెడ్రెస్సల్ గురించి మరియు ఎరువుల అమ్మకాలు గురించి అధికారులతో ఆరాతీశారు. సకాలంలో ఎరువుల బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాల ఇంచార్జిలకు జె సి సూచించారు. గార్లదిన్నె తహసిల్దార్ ఉషారాణి,వ్యవసాయ అధికారి పి.సోమ శేఖర్,ఏ ఈఓ పద్మప్రియ,గుల్ ఫరేష ,ఆదినారాయణ పాల్గొన్నారు.

# నితిన్ సాయికి సోలార్ పరిశ్రమ

**అనంతపురం, ప్రభన్యూస్ బ్యూరో** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కు చెందిన నితిన్ సాయి సంస్థ మరో రంగంలోకి అడుగు పెట్టింది. ఇప్పటికే నిర్మాణరంగం లో వందల కోట్ల రూపాయలతో ఈశాన్య భారత దేశంలో రోడ్డు పనులు నిర్వహిస్తున్నారు. తాజాగా మరో రంగంలోకి నితిన్ సాయి సంస్థ అడుగు పెట్టింది. కర్ణాటక రాజధాని బెంగళూరుకు అతి సమీపంలో మరో భారీ పరిశ్రమకు అనుమతి లభించింది. కర్ణాటక ప్రభుత్వంతో దీనిపై ఒప్పందం కుదుర్చుకున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతా రామన్, కర్ణాటక మంత్రుల సమక్షంలో బుధవారం ఏంఓయుపై సంతకాలు చేశారు.కర్ణాటక గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీటింగ్ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖుల సమక్షంలో అనంతపురం పుట్టపర్తి ఉమ్మడి జిల్లాల నాయకుడు సూర్య నారాయణ కంపెనీ లకు సంబంధించిన నితిన్ సాయి రెనివే బుల్స్ తరపున ఎంఓయు కర్ణాటక ప్రభుత్వం తరపున 2,450 కోట్లతో పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. కేంద్ర మంత్రులు సీతారామన్ ఎనర్జీ మినిస్టర్, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి వారి, మంత్రుల సమక్షంలో ఈ పెట్టుబడులకు ఒప్పందం పత్రం విడుదల చేసింది. గోనుగుంట్ల సూర్యనారాయణ ఒప్పంద పత్రం ని అందుకున్నారు. చికబలాపురం జిల్లా మస్తానహళ్లి గ్రామ సమీపంలో 30 ఎకరాలలో సోలార్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. మరో 30 ఎకరాల్లో ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. మదనపల్లి కి వెళ్లే దారిలో ఈ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఇందుకోసం కర్ణాటక ప్రభుత్వం భూమిని సమకూర్చింది. ఈ పరిశ్రమలు ఏర్పాటు వల్ల ప్రత్యక్షంగా 2000 మందికి ఉపాధి పరోక్షంగా పది వేల మందికి పని లభిస్తుంది. ఇం తే కాకుండా ఎయిర్పోర్ట్ సమీపంలో పది ఎకరాల్లో టెక్ పార్క్ ఏర్పాటుకు గ్రీన్ సింగల్ లభించింది. అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సంబంధించిన రైతులు టమోటా వివిధ రకాల పట్టాలను అధికంగా పండిస్తుంటారు. గిట్టుబాటు ధర లేక ఆ పంటలను పారవేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. వివిధ పంటలు సాగు చేసే రైతాంగానికి ప్రోత్సాహం అందించనున్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటు వల్ల అనంతపురం లాంటి జిల్లాల చెందిన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వాసానికి ఈ ప్రాజెక్టు ఒప్పందానికి సాయి నిర్మాణ సంస్థల తరపున నితిన్ ఒప్పంద పత్రాలను తీసుకోవాల్సి ఉంది.


MEMORANDUM OF UNDERSTANDING

| Activity | Proposed Cumulative Investment (Rs. in Cr) | Proposed Employment (Nos) | Proposed Years of Investment |
| --- | --- | --- | --- |
| Solar Cells & Module Manufacturing Unit 1000 MW Capacity | Rs. 2450.00 Cr | 650 | 5 Years |

సంస్థకు ఒప్పందం చేసుకున్న పత్రం

# విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర వాల్మీకి హరి

**అనంతపురం విద్య, నవంబర్ 2 ప్రభ న్యూస్** బొమ్మనహాల్ మండలం దర్గా ఉన్నూరు గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నలుగురు కూలీలు మృతి చెందడం బాధాకరం. తక్షణమే సంబంధిత విద్యుత్ అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లాయర్ చంద్ర చర్ల వాల్మీకి హరి డిమాండ్ చేశారు. మొన్న జరిగిన గుటుకూరు సంఘటన మరొక ముందే మరో విద్యుత్ లైన్ తెగిబడడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. తక్షణమే వ్యవసాయ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం 50 లక్షల ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాలోని అన్ని విద్యుత్ కార్యాలయాల్లో ముట్టడి స్తామని వాల్మీకి హరి హెచ్చరించారు.



చంద్ర వాల్మీకి హరి

# టీడీపీతోనే నేతన్నకు న్యాయం, చేనేతకు అండగా ఉంటాం : నారా లోకేష్

**అనంతపురం, నవంబర్ 2 ప్రభ న్యూస్ ప్రతినిధి**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేత కార్మికులకు న్యాయం చేయడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని, భవిష్యత్తులో చేనేత కులాలకు అండగా ఉండాలని అనంతపురం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్కి, టిడిపి బీసీసెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు విన్నవించడం జరిగింది.బుధవారం స్థానిక ఉండవల్లి నివాసంలో కలిసి చేనేత కార్మికుల గుర్తుగా నూలు హారాన్ని అందించి,శాలువాతో సత్క రిం చారు. రాష్ట్రంలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వైసీపీ పాలనలో నేతన్నకు న్యాయం జరగడం లేదని, నేత న్న నేస్తం కొద్దిమందికే అందుతోందని తెలిపారు. నేతన్నలకు దక్కాల్సిన రేషన్ సబ్సిడీ అందక తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. బీసీలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ఒక్క కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత రుణమును మంజూరు చేయలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదన్నారు. బీసీలకు మొండి చేయి చూపడం జరిగిందన్నారు. మన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేత కులాల కుటుంబాలకు అండగా ఉండాలని, పక్కా గృహాలు, మరియు పింఛన్లు,సబ్సిడీ రుణాలు అమలు చేయాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ చేనేతకు చేయూ తనందిస్తాం నేతన్నకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారన్నారు.



నారా లోకేష్‌తో బీసీసెల్ నేత నరసింహులు

ICICI Home Finance
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
శాఖ కార్యాలయం : షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ప్రక్కన, పార్క్ రోడ్, కర్నూలు-518001.

(రూల్ 8 (6) నకు నిబంధన చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) నకు నిబంధనతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు గ్యారంటారు (లు) కు తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన / ఛార్జీ చేయబడిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి, ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినందున, దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" పద్ధతిన విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత (లు) / సహ రుణగ్రహీతలు / గ్యారంటారులు / న్యాయవారసుల పేరు రుణ ఖాతా నెంబరు | ఒకవేళ తెలిసిన రుణభారాలు ఏవైనా ఉంటే వాటితో హామీగల ఆస్తి (లు) యొక్క వివరాలు | చెల్లించవలసిన మొత్తం | రిజర్వు ధర / బయానా సొమ్ము ధరావతు | ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) |
| 1. | పసుపుల మాధవి (రుణగ్రహీత) రుణ ఖాతా నెం. NHANA00001245957 | ఓపెన్ ప్లాట్, ప్లాట్ నెం.131, సర్వే నెం.243/1, అనంతపూర్ - 515001. | రూ. 9,30,142/- 1 నవంబరు, 2022 | రూ. 5,60,000/- / రూ. 56,000/- | 15 నవంబరు 2022 ఉ.11.00 గం.లు - మ.03.00 గం.లు | 18 నవంబరు 2022 మ.02.00 గం.లు - మ.03.00 గం.లు |

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://sarfaesi.auctiontiger.net.EPROC/) పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. **17, నవంబరు, 2022 న సా.05.00 గం.ల లోపు** మొత్తం బాకీలతోపాటు తదుపరి వడ్డీని చెల్లించుటకు తనఖాదారులు / నోటీసుదారుకు చివరి అవకాశం ఇవ్వబడుచున్నది. విఫలమైన ఎడల పై షెడ్యూలు ప్రకారం ఇట్టి హామీగల ఆస్తులు విక్రయించబడును.
భావి బిడ్డరు (లు) బయానా సొమ్ము ధరావతు (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలం ఇ చూడండి) ను **17 నవంబరు, 2022న సా.4.00 గం.లలోపు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ప్రక్కన, పార్క్ రోడ్, కర్నూలు-518001.** వద్ద సమర్పించవలెను. ఒకవేళ భావి బిడ్డరు (లు) పైన పేర్కొనబడిన సమయం ప్రకారం వారి ఆఫరు సమర్పించనట్లయితే టెండరు డాక్యుమెంట్ల యొక్క సంతకం చేసిన కాపీని **17, నవంబరు, 2022 న సా.05.00 గం.ల లోపు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ప్రక్కన, పార్క్ రోడ్, కర్నూలు-518001.** వద్ద సమర్పించవచ్చునని దయచేసి గమనించగలరు. బయానా సొమ్ము ధరావతు డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ని అనంతపూర్ వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ - ఆక్షన్"** పేర జాతీయం చేయబడిన / షెడ్యూలు బ్యాంకు నుండి ఉండాలి.
తనిఖీ వేలం యొక్క నియమ నిబంధనలు లేదా టెండర్లు సమర్పించుటకు సంబంధించి ఏవేని తదుపరి వివరణల కొరకు దయచేసి **7021072869 పై ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ను సంప్రదించగలరు.
ఎలాంటి కారణం చూపకుండా ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించుటకు అధీకృత అధికారికి హక్కు కలదు. అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.icicihfc.com/ దర్శించండి.

తేది : నవంబరు 03, 2022
ప్రదేశం : అనంతపూర్

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్